సింహాద్రి నాధుని నిత్యాన్న పథకానికి లక్ష విరాళం

విశాలాంధ్ర-సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి విజయనగరంకు చెందినకు చెందిన డాక్టర్ వెంకటేశ్వరరావు దంపతులు రూ బీ1.00.000,/- రూపాయలు నగదు రూపంలో స్వామివారి నిత్య అన్న ప్రసాదం పి ఆర్ ఓ ఆఫీస్ నందు గల డొనేషన్ కౌంటర్ నందు చెల్లించి రసీదు పొంది ఉన్నారు. వీరికి సీనియర్ సహాయకులు వెంకటేశ్వరరావు జూనియర్ సహాయకులు వరాహ నరసింహం స్వామివారి నిత్య అన్నదానం బాండును అందించారు. ఇందు పై వచ్చే వడ్డీతో ఒకరోజు తన పేరున స్వామివారి నిత్యఅన్న ప్రసాదం భక్తులకు అందించవలసిందిగా కోరారు దాతకు స్వామివారి దర్శనం అనంతరం ఆలయ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

నియోజకవర్గంలోని సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడమే లక్ష్యం

జనవాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : నియోజకవర్గంలోని సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడమే తన ముందున్న లక్ష్యం అని దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం ఏవీఎన్ కాలేజీ దగ్గర 'జనవాణి' కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజవర్గ పరిధిలోని 30, 36, 37, 38 వార్డులకు సంబంధించిన సమస్యలపై ప్రజల నుంచి పెద్దఎత్తున అర్జీలను ఆయన స్వీకరించారు. ఆయా వార్డులోని ప్రధానంగా సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్లు, విద్యుత్ లైట్లు, నూతన రేషన్ కార్డులు, తదితర అంశాలపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిశితంగా వింటూ వాటిని నమోదు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజవర్గాన్ని ఉన్నతంగా అభివృద్ధి చేసిన తర్వాతే ఆయా ప్రాంతాలకు వస్తానని తెలియజేశారు. ప్రజలు సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే జనవాని కార్యక్రమాన్ని చేపట్టానన్నారు. ఆయా దీర్ఘకాలిక సమస్యలను సైతం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాలను అనుసరిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో తమవంతు పాత్ర నిర్వహిస్తానని తెలియజేశారు. ప్రజలు సమస్యలను తనకు నేరుగా తెలియజేయాలన్నారు. తన పేరు చెప్పి ఎవరైనా ఆదేశాలు జారీ చేస్తే నమ్మవద్దని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో అన్ని విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు, ఆయా వార్డ్‌ల కార్పొరేటర్‌లు, టీడీపీ, జనసేన, బిజెపి, శ్రేణులు, సిబ్బంది, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు, ఆయా వార్డులకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

14 గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించిన ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు

జనసేన నేత గళ్ళ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 88వ వార్డు నరవ నుండి గోపాలపట్నం సమీపంలోని వెంకటాపురం వరకు 2.3 కోట్ల నిధులతో బీటీ రోడ్డు నిర్మించిన పెందుర్తి, గోపాలపట్నం ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, పి. గణబాబులకు స్థానిక జనసేన నాయకుడు గల్ల శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం ఉదయం జీవీఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి, స్థానిక కూటమి నాయకులతో కలిసి రోడ్డును పరిశీలించిన శ్రీనివాసరావు సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఈ ప్రాంతంలోని 14 గ్రామాలు ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడే వారిని సమస్యను ఎమ్మెల్యేలు రమేష్ బాబు గణబాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించి బీటీ రోడ్డును అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. ఇక్కడ సరైన రోడ్ లేకపోవడంతో గోపాలపట్నం వెళ్లేందుకు చుట్టూ తిరిగి పది కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి వచ్చేదని ఇప్పుడు నాలుగు కిలోమీటర్ల దూరంలోనే గమ్యస్థానానికి చేరుకుంటున్నామని వెల్లడించారు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యేలు రమేష్ బాబు గణబాబు చూపుతున్న చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు 14 గ్రామాల ప్రజల తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

పెద్ద మొత్తంలో గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-విశాఖ క్రైమ్ : ఒరిస్సా ప్రాంతంలో గల కొండల నుంచి సేకరించి విశాఖపట్నంకు తరలిస్తున్న పెద్ద మొత్తంలో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, విశాఖ కమిషనరేట్‌లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఏసిపి అజిత వేజెండ్ల వివరిస్తూ గంజాయి అక్రమ రవాణా జరుగుతుందనే సమాచారంతో ఆనందపురం పోలీస్‌స్టేషన్ ఎస్ఐ జి.సంతోష్, వారి సిబ్బంది, టాస్క్‌ఫోర్స్ సీఐ ఎస్ఐలు, వారి సిబ్బందితో కలిసి బోయపాలెం జంక్షన్‌వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఆనందపురం నుంచి విశాఖపట్నం వైపుగా వస్తున్న OD 10K 1279 నెంబరు గల ద్విచక్ర వాహనం, AP 05 TA 7810 నెంబరు గల బొలెరో డ్రైవరు పోలీసు వారిని చూసి తన వాహనాలను వెనక్కి తిప్పి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు సదరు కారుని, కారు వెనకాల

అనుమానాస్పదంగా వస్తున్న వాహనాలను పట్టుకొని చూడగా సదరు బొలెరో వాహనంలో ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఒక వ్యక్తి, మొత్తం నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని ప్రశ్నించి, సదరు వాహనాలను చెక్ చేయగా అందులో సుమారు 4 బస్తాలలో 40 ప్యాకెట్‌లో గంజాయి ఉన్నదని గ్రహించి ఆ నలుగురిని అదుపులోకి తీసుకొని వారి నుండి గంజాయిని, బొలెరో వాహనం, ద్విచక్ర వాహనం మరియు నాలుగు సెల్ ఫోన్‌నుని స్వాధీన పరుచుకొని ఆనందపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆమె తెలియజేశారు.

కొలరెక్టల్ క్యాన్సర్‌పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-విశాఖపట్నం : మలద్వారం వద్ద రక్తం వస్తుంటే నిర్లక్ష్యం చేయొద్దని ఎందుకంటే మలంతో సంబంధం లేకుండా రక్తస్రావం కావటానికి పెద్దపేగు, మలాశయ (కొలరెక్టల్) క్యాన్సర్ కారణమై ఉండొచ్చని లయన్స్ క్యాన్సర్ జనరల్ ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు తెలిపారు. కొన్నిసార్లు ఇన్ ఫెక్షన్లతోనూ మలద్వారం నుంచి రక్తం పడొచ్చు. ఇందులో నొప్పి వంటి ఇతరత్రా లక్షణాలూ ఉంటాయి. మీరు జీర్ణకోశ లేదా పెద్దపేగు సమస్యలకు చికిత్స చేసే డాక్టర్ ను సంప్రదించాలని సూచించారు. కొలనోస్కోపీ లేదా సిగ్మాయిడోస్కోపీతో పరీక్షించి సమస్యను నిర్ధారిస్తారన్నారు. వయసు 40ఏళ్ల దాటినట్టయితే కొలనోస్కోపీ చేయించుకోవటమే మంచిదని, ఇందులో మలద్వారం నుంచి కెమెరాతో కూడిన గొట్టాన్ని పంపించి లోపల ఎలా ఉందో చూస్తారు. బుడిపెలు (పాలిప్స్), కణితుల వంటివి ఉంటే బయటపడతాయన్నారు. క్యాన్సర్‌గా మారే బుడిపెలుంటే పరీక్ష చేసేటప్పుడే తొలగిస్తారని, అప్పటికే క్యాన్సర్ తలెత్తితే శస్త్రచికిత్స, రేడియేషన్, కీమోథెరపీ అవసరమవుతాయని చెప్పారు. ఇన్ఫెక్షన్‌తో రక్తస్రావం అవుతున్నట్టయితే యాంటీబయాటిక్ మందులతో నయమవుతుందని, ఇన్ఫెక్షన్ అయితే పెద్దగా భయపడాల్సిన పనిలేదని, ఏదైనప్పటికీ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటే మంచిదని ఆయన చెప్పారు.

మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ రాంబాబు

- జీవీఎంసీ 96వ వార్డు రాతి చెరువు వద్ద పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెందుర్తి : దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 లేబర్ చట్టాలను రద్దుచేసి కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెందుర్తి ఏరియా కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాజ్యాంగానికి విరుద్ధంగా కార్మిక హక్కులను పాలకులు హరిస్తున్నారని, బడుగు బలహీన వర్గాలను పట్టించుకోవడంలేదని ఆయన దుయ్యబట్టారు. ఏఐటీయూసీ పెందుర్తి నాయకులు వై.రాంబాబు ఆధ్వర్యంలో మే 20న జరపతలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలను కోరుతూ జీవీఎంసీ 96వ వార్డు రాతి చెరువు వద్ద ఆటో,మోటారు కార్మికుల సమక్షంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ నాయకులు ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీ వంటి సంపన్నులు కొమ్ముకాస్తూ కార్మికులు కర్షకులకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మోడీ అడుగుజాడల్లోనే నడుస్తూ పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు ఏఐటీయుసి పెందుర్తి నాయకులు వై.రాంబాబు మాట్లాడుతూ మోటారు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జి.వో-21 రద్దు చేయాలని, డ్రైవర్లకు ఉరితాడు వంటి మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాడతామన్నారు. మే 20 తేదీన సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని ఐక్యంతో జయప్రధం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాతిచెరువు శ్రీసంపత్ వినాయక ఆటో స్టాండ్ జేఎన్ఎన్‌యుఆర్‌ఎమ్ కాలనీ (ఏఐటీయూసీ అనుబంధ సంస్థ) నాయకులు ప్రెసిడెంట్ రమేష్, సెక్రటరీ శ్రీను కాళిదాసు, ప్రసాద్, రమేష్, ముకుంద త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

విపత్కర పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉందాం... దీటుగా ఎదుర్కొందాం

- పెదజాలారిపేటలో సివిల్ మాక్ డ్రిల్‌లో పౌరుల్లో చైతన్యం నింపిన రక్షణ దళాలు

- భాగస్వాములైన పోలీసు, రెవెన్యూ, జీవీఎంసీ, ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు

విశాలాంధ్ర -విశాఖ కలెక్టరేట్ : అనుకోని రీతిలో ఎదురయ్యే ఆపద పట్ల, విపత్కర పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉందామని, ఎలాంటి క్లిష్టమైన సమస్యలనైనా దీటుగా ఎదుర్కొందామని ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్. రక్షక దళాలు పౌరుల్లో ధైర్యం నింపాయి. ఉగ్రదాడులు జరిగితే ఎలా స్పందించాలో తెలుపుతూ అవగాహన కల్పించాయి. తక్షణ సాయం ఎలా పొందాలి... ఆపద నుంచి ఎలా గట్టెక్కాలి అనే అంశాలపై నమూనా ప్రదర్శనలు చేసి అవగాహన కల్పించాయి. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పెదజాలారిపేట టిడ్కో గృహ సముదాయం వద్ద నిర్వహించిన మాక్ డ్రిల్ ఆసాంతం ఆశక్తికరంగా సాగింది. అక్కడి పౌరుల్లో చైతన్యం నింపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు ఉగ్రదాడులపై అప్రమత్తం చేస్తూ ప్రత్యేకంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. దీనిలో ప్రధానంగా ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు కీలకంగా వ్యవహరించాయి. టిడ్కో గృహాల్లో పొగ బాంబులు పేలగా వాటిని అగ్నిమాపక యంత్రం సాయంతో మంటలను అదపు చేశాయి. క్షతగాత్రులను

హుటాహుటిన తాత్కాలిక వైద్య శిబిరానికి తరలించాయి. ప్రత్యేక జాగిలాలతో ప్రమాదం జరిగిన ప్రాంతంలో తనిఖీలు చేపట్టాయి. ఆ ప్రాంత ప్రజలను అన్ని విధాలుగా అప్రమత్తం చేశాయి. ఒకవేళ అనుకోని రీతిలో ప్రమాదం వాటిల్లితే ఎలా వ్యవహరించాలో స్పష్టంగా తెలియజేశాయి.

అదే ప్రాంతంలో బ్లాకౌట్ నిర్వహించిన అధికారులు, సిబ్బంది : బుధవారం సాయంత్రం సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించిన అధికారులు, సిబ్బంది అదే ప్రాంతంలో రాత్రికి బ్లాకౌట్ నిర్వహించాయి. టిడ్కో గృహ సముదాయాలు, సమీప ప్రాంతంలో విద్యుత్ నిలిపివేసి కార్యకలాపాలను చేపట్టారు. శత్రుమూకలు మన ప్రాంతాలను గుర్తించడానికి వీలులేకుండా విద్యుత్ నిలిపివేయాలని, చీకట్లో ఉంటే ప్రమాదం తప్పుతుందని పేర్కొంటూ రక్షణ దళాలు అవగాహన కల్పించాయి. మాక్ డ్రిల్ కార్యక్రమంలో భీమిలి ఇన్చార్జి ఆర్డీవో సుధాసాగర్, జిల్లా అగ్నిమాపక అధికారి రేణుకయ్య, డివిజనల్ ఫైర్ అధికారి సింహాచలం, సివిల్ డిఫెన్స్ ఎస్.డి.సి. మధుసూదన్ రావు, ద్వారకా ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, జోన్ -3 కమిషనర్, ఇతర సిబ్బంది, విద్యుత్, రెవెన్యూ, పోలీసు, సమాచార శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ రక్షక దళాల అధికారులు, సిబ్బంది, పెదజాలారిపేట ఆదర్శ గ్రామం పౌరులు తదితరులు భాగస్వామ్యమయ్యారు.

వీధి విక్రయదారుల సర్వే నిర్వహణ

4వ జోన్ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ మరియు విశాఖ పట్నం జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు స్ట్రీట్ వెండర్ సర్వ్ 2025 సంబంధించి జోన్-4 పరధిలో వార్డు నెంబర్ 28 నుండి 39 వార్డుల వరకు గల వీధి విక్రయ వర్తక వ్యాపారులు అందరికి సర్వే నిర్వహించడం జరుగుతుందని 4వ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. జి.వి.యం.సి జోన్-4, సూర్యబాగ్ వరధిలో ఉన్నటువంటి జి.వి.యం.సి సచివాలయ సిబ్బందిచే వీధి విక్రయ వర్తక వ్యాపారులులకు సర్వే నిర్వహిస్తున్నామని, కావున సంబంధిత వర్తకులు అందరు ఈ సర్వే కు సహకరించాలన్నారు. కావున స్ట్రీట్ వెండర్స్ సర్వేకు సంబంధించిన అప్లికేషనులు సంబంధిత అనగా 28 నుండి 39 వార్డుల వరధిలో ఉన్నటువంటి అన్ని సచివాలయములలో అందుబాటులో ఉంచామని తెలిపారు. కావున ఈ సర్వే నిమిత్తం సంబంధిత సచివాలయ సిబ్బంది మీ వద్దకు వచ్చినపుడు సంబంధిత ధ్రువపత్రాలను సిద్ధపరచుకోవాలని తెలిపారు. అదేవిదముగా మీ వరిదిలో ఉన్నటువంటి సచివాలయము సిబ్బందిని సంప్రదించి ఈయొక్క సర్వ్ ను పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు.

ఈ సర్వేకు సమర్పించవలసిన ధ్రువపత్రాలు : 1) ఆధార్ కార్డు, 2 రేషన్ కార్డు, 3 ఓటరు గుర్తింపు కార్డు, 4) మొబైల్ నెంబర్, 5) బ్యాంకు పాస్ బుక్ జెరాక్స్ కాపీ, 6) మ్యాక్సి సైజు ఫ్యామిలీ ఫోటో

పైన తెలిపిన ధ్రువపత్రాలు సిద్ధంగా ఉంచితే సర్వే చేయుటకు సచివాలయం సిబ్బంది మీ వద్దకు వచ్చి సర్వే పూర్తి చేసి మీకు స్ట్రీట్ వెండర్ కార్డు అందచేయటం జరుగుతుందన్నారు.

భోగాపురం-రాంబిల్లి మధ్య సెమీ రింగ్ రోడ్డు

వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్

విశాలాంధ్ర-విశాఖ : భోగాపురం - రాంబిల్లి మధ్య సెమీ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదించామని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వీ.ప్రణవ్ గోపాల్ తెలిపారు. సుమారు 85 కిలోమీటర్ల పొడవున అనకాపల్లి, పెందుర్తి, ఆనందపురం లను, ఆరు లైన్ల జాతీయ రహదారిని అనుసంధానిస్తూ, భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానంగా ఈ రహదారిని నిర్మిస్తామన్నారు. దీనికి డీపీఆర్ ని తయారుచేసేందుకు కన్సల్టెంట్ నియమానికి ఆర్పీఎఫ్ ని ఆహ్వానించామన్నారు. ఈప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖను, చుట్టుపక్కల ప్రాంతాల పట్టణీకరణను దృష్టిలో ఉంచుకొని అచ్యుతాపురం నుండి భోగాపురం బీచ్, రాంబిల్లి మధ్య రద్దీని తగ్గిస్తూ ప్రయాణ సమయం తగ్గించటం, మెరుగైన రవాణా సదుపాయాల కల్పన అని తెలిపారు. తీరప్రాంత ప్రాంతాల మధ్య సంబంధాన్ని మెరుగుపరిచి, పర్యాటక రంగానికి ఊతమిచ్చి తద్వారా ఆర్థిక వృద్ధికి ప్రోత్సాహం కల్పించడం, దీని ద్వారా విశాఖపట్నం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక దృష్టితో ప్రాజెక్టు రూపొందిస్తామన్నారు.

23వ వార్డులో జీవీఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ ఆకస్మిక పర్యటన

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : విశాఖ నగర పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మరియు జివిఎంసి ఇంచార్జ్ కమిషనర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 3వ జోన్ 23వ వార్డు పరిధిలోని కె.ఆర్.ఎం కాలనీ తదితర ప్రాంతాలలో అకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ నగరంలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు పరిశుభ్ర పరిచేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. కె.ఆర్.ఎం కాలనీలో గల యార్డును పరిశీలించి వ్యర్థాలు ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ కి తరలించాలని ఆదేశించారు. కె.ఆర్.ఎం కాలనీలో తదితర ప్రాంతాలలో డోర్ టు డోర్ వ్యర్థాల సేకరణ, తరలింపు ప్రక్రియను పరిశీలించి నిత్యం పారిశుధ్య నిర్వహణ పనులపై ప్రత్యేక శ్రద్ధను చేపట్టాలని, కాలువలను, గెడ్డలను పరిశీలించి రానున్న వర్షాకాలం దృష్ట్యా అన్ని వార్డులలో గల గెడ్డలలో పూడికలు, వ్యర్థాలు తొలగించాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్ కు కమీషనరు ఆదేశించారు. ఈ పర్యటనలో 3వ జోన్ జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఎ.ఎమ్.ఒ.హెచ్ బి.ప్రసాదరావు, శానిటరీ సూపర్వైజర్ సత్యనారాయణ, శానిటరీ ఇన్స్పెక్టరు సత్యనారాయణ, సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవకతవకలపై బీజేపీ చర్చ

- దోపిడీని, నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కొత్తగా 'యుక్తధార' యాప్

- పూర్తిగా కేంద్ర పర్యవేక్షణలో పనుల కల్పన, అంచనాల ప్రక్రియ

విశాలాంధ్ర-అనందపురం : ఆనందపురం మండలంలో వెల్లంకి బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులు కార్యకర్తలు మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మండల అధ్యక్షులు పిల్లా విజయ బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు పాల్గొని జాతీయ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవకతవకలపై చర్చించుకున్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో మంచి నిర్ణయం తీసుకుంటుందని మండలాల్లో అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు దోపిడీని నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కొత్తగా 'యుక్తధార' యాప్ దీని ద్వారా ఏ ప్రాంతంలో ఎప్పుడు పనిచేయాలో కేంద్రం ప్రభుత్వ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీ అరికట్టే దిశగా సంస్కరణలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టానికి కేంద్రం తీసుకునే పటిష్టమైన చర్యలు వలన నిజమైన లబ్దిదారులకు నూటికి నూరుశాతం మంచి జరుగుతుంది ఇప్పటి వరకూ రాష్ట్రాల అజమాయిషీలో ఉన్న ఈ పథకం నిర్వహణ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో పనుల కల్పన, అంచనాల ప్రక్రియను కేంద్రమే పర్యవేక్షించనుంది. ఇందులో భాగంగానే నూతన మొబైల్ యాప్ తీసుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు 100 రోజుల ఉపాధికి గ్యారెంటీ కల్పించాలని, ఉన్న ఊళ్లోనే పనులు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నాంది పలికింది. ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్ల ద్వారా పనులు కల్పించేలా ఏపీఓ, ఎంపీడీఓలకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించింది.పనుల కల్పన నుంచి,బిల్లుల చెల్లింపుల వరకూ అన్నీ రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోనే నడిచేలా చర్యలు తీసుకుంది.ఏదైనా గ్రామంలో కూలీలకు పనులు కల్పించాలంటే ఆయా గ్రామ పంచాయతీలు సామూహికంగా ఒక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులను గుర్తించే వెసులుబాటు కల్పించారు.దీనినే సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ అంటారు. దీనిని గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం-2005 ప్రకారం గుర్తించిన పనులను గ్రామ పంచాయతీ,మండల,జిల్లా పరిషత్ తీర్మానాల అనంతరం మంజూరు చేయాలి అని కానీ జరుగుతున్న తున్న ప్రక్రియ ఇందుకు విరుద్ధంగా వేరుగా ఉంది...అందువల్ల నాయకులు అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు దోపిడీ మామూలుగా లేదు అనీ ఇప్పటి వరకూ ఇదే ప్రక్రియ కొనసాగడంతో.ఇప్పుడు కేంద్రం ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన యాప్‌తో ఇవన్నీ కనుమరుగుకానున్నాయి.కేంద్ర తీసుకునే నిర్ణయం వలన నూటికి నూరుశాతం నిధుల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చు అనే అభిప్రాయాలు గ్రామీణ ప్రజల్లో వినిపిస్తున్నాయి. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 'యుక్తధార' పేరిట సరికొత్త మొబైల్ యాప్ తీసుకొచ్చింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పనులను నిర్వహించేందుకు కేంద్రం సర్వం సిద్ధం చేసింది.ఏ రాష్ట్రంలో ఎలాంటి పనులు జరుగుతున్నాయి ఏ ప్రాంతంలో ఏ పని ఎప్పుడు పెట్టాలి అంచనాలు ఎలా వేయాలి బిల్లులు చెల్లింపులు ఎలా జరగాలనే అంశాలన్నింటినీ ఈ యాప్ ద్వారా కేంద్ర ప్రభుత్వ నిర్ణయించే అవకాశం కలుగుతుంది అని ఆర్థిక సంవత్సరం మొత్తానికి అవసరమైన లేబర్ బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతుంది.కూలీలు చేయాల్సిన పనులన్నీ కేంద్రమే గుర్తిస్తుంది. పనులు చేపట్టిన కూలీలకు కేంద్రమే నేరుగా బిల్లులు చెల్లిస్తుంది.యుక్తధార మొబైల్ యాప్ వినియోగం ఇప్పటికే ప్రారంభమైంది అనీ తొలి దశలో జిల్లా వ్యాప్తంగా మండలానికో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని అమలు చేస్తారని అన్ని గ్రామాల్లోనూ దీనిని అమల్లోకి తెస్తారు. కొన్ని జిల్లాలో ప్రస్తుతం ఇదే పద్ధతిలో పనులు కల్పిస్తున్నారు.

యుక్తధార యాప్ వలన రాష్ట్రాల హక్కులకు భంగం కలగదు అనీ నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయం. అనీ ప్రస్తుతం కొన్ని జిల్లాలో ఉపాధి పథకం నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు,మురుగు కాలువలు,ఇతర భవన నిర్మాణ పనులు చేపడుతున్నారు.ఈ యాప్ ద్వారా కేంద్ర పర్యవేక్షణ మొదలైతే భవిష్యత్తులో ఈ పనులన్నీ చేసే వీలుంటుందని.. గ్రామ పంచాయతీల ద్వారా నిధులను విడుదల చేస్తారు అని ఈ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులు ఎవరి పర్యవేక్షణలో విధులు నిర్వర్తించాలి. రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే, అవినీతి నిర్మూలనకే ఈ యాప్ తెచ్చామని కేంద్రం చెబుతోంది. అవినీతి నిర్మూలించాలంటే ఇంతకన్నా వేరే ప్రత్యామ్నాయం కేంద్ర ప్రభుత్వానికి కనిపించడంలేదు నిబంధనలు తీసుకురావాలే తప్ప.. కేంద్రం ఆ ధీనంలోకి తీసుకోవడం వలన పనుల కల్పన తగ్గే అవకాశం లేదు అర్హులైన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించబడుతుంది. ఇప్పటివరకూ రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిర్వహించడం వలన ఉపాధిహామీ పథకం ద్వారా చాలా దారుణమైన అవకతవకలు జరుగుతున్నాయిఅని నాయకులు అధికారుల ఫీల్డ్ అసిస్టెంట్లు దోపిడీ మాములుగా లేదు అని కేంద్ర తీసుకున్న ఈ నిర్ణయం వల్ల అర్హత గల నిజమైన లబ్దిదారులకు మంచి జరుగుతుంది అని ఉపాధి హామీ పథకం నిధుల దుర్వినియోగం నూటికి 70శాతం అరికట్టవచ్చు అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి నాయకులు మాజీ మండల అధ్యక్షులు మీసాల రాము నాయుడు మండల ప్రధాన కార్యదర్శిలు డి.పి.జే.వెంకట రత్నం,(డి.పి.రాజు) పోతిన జీవన్ సంతోష్,మండల ఉపాధ్యక్షులు మాద బత్తుల బుజ్జి పిల్లా సూర్యనారాయణ, బంక సీతంనాయుడు, మండల మండల ట్రెజరర్ గంద్రేటి వెంకట రావు, ఓబిసి మోర్చ అధ్యక్షులు ఇల్లి పిల్లి వెంకట్ (వర్షం వెంకట్) మండల యువ మోర్చ అధ్యక్షులు దంతులూరి సుధాకర్ వర్మ, మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు సీపాన సరిత, మెడికల్ సెల్ అధ్యక్షులు కె.వి. వెంకట కృష్ణ రావు (గోపి) తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మామిడి ఉదయశంకర్ కొనసాగింపు

2026 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు

విశాలాంధ్ర-ఆనందపురం : ఆనందపురం మండలం లోడగలవానిపాలెం గ్రామ పంచాయతీకి చెందిన మామిడి ఉదయ్ శంకర్‌ను మానవ హక్కుల జాతీయ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్లిక్ రిలేషన్ విభాగానికి ఇదివరకే నియమించడం జరిగింది. పదవి కాలం పూర్తయిన సందర్భంగా మరల 2026 వరకు పొడిగిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ఏప్రిల్ 2026 సంవత్సరం వరకు ఈ పదవులో ఉదయ్ శంకర్ కొనసాగుతారు. ఈసందర్భంగా ఉదయశంకర్ విలేకరులతో మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్లో స్థానం కల్పించినందుకు, జాతీయ చైర్మన్ షేక్ సిరాజుద్దీన్‌కు అలాగే మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని ఈసందర్భంగా ఉదయ్‌శంకర్ తెలిపారు.

ఎస్.ఎం.డి విభాగాధిపతికి ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర-పెదగంట్యాడ : స్టీల్ ప్లాంట్ ఎస్.ఎం.డి విభాగాధిపతి, జనరల్ మేనేజర్‌గా దాసరి శ్రీనివాస్ విధులు నిర్వహించారు. శ్రీనివాస్ ఎనలేని సేవలు అందించారాని అటువంటి వ్యక్తి సేవలు ఘనమైనవని ఎం.ఎం.ఎస్.ఎం విభాగానికి చెందిన అధికారులు ఇల్లూరి ఉమా మహేశ్వరరావు, మంతెన అప్పారావు, రామ్ గోపాల్, నష్కర్, జి.నారాయణ, పి.శ్రీనివాస్, హరి ప్రసాద్, కృష్ణ వేణి మంగళ వారం ఎస్.ఎం.డి విభాగం హెచ్ఓడి దాసరి శ్రీనివాస్‌ను పూల దండ, శాలువాతో ఘనంగా సత్కరించి కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ దాసరి శ్రీనివాస్ ఎం.ఎంఎస్.ఎం విభాగం, ఎస్.టి.ఎం విభాగంలో అధికారిగా విధులు నిర్వహించి ఎస్.ఎం.డి హెచ్‌డిగా బాధ్యతలు చేపట్టారని, ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.

వార్డు అధ్యక్షులు, కార్యదర్శుల నియామకం

విశాలాంధ్ర-మల్కాపురం : పారిశ్రామిక ప్రాంత పరిధి 61వ వార్డు మల్కాపురంలో టిడిపి వార్డ్ సమావేశంలో వార్డు అధ్యక్షులు మరియు కార్యదర్శుల నియామకం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ అధ్యక్షునిగా మజ్జి సోమేష్ రాకెట్రీవంగా సభ్యులు ఎన్నుకోగా మహిళా అధ్యక్షురాలుగా సర్వసిద్ధి శ్రీలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పార్టీ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

విశాలాంధ్ర-తగరపువలస : భీమిలి కృష్ణా కాలనీలో నివాసం ఉంటున్న పొడుగు వరలక్ష్మి తన కుమార్తె కనిపించలేదని ఫిర్యాదు చేశారని భీమిలి పోలీసులు తెలిపారు. భీమిలి సి.ఐ తిరుమలరావు ఇచ్చిన వివరాలు ప్రకారం భీమిలి కృష్ణాకాలనీలో నివాసం ఉంటున్న పొడుగు వరలక్ష్మి తన కుమార్తె బంగారు కవితకు తొమ్మిది సంవత్సరాలు కిందట బంగారు పైడిరాజుతో వివాహమైందని తెలిపారు. ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా బంగారు కవిత ప్రవర్తన బాలేకపోవడంతో తల్లితండ్రులు ఇంటి వద్ద ఉంటున్నది. అయితే ఈనెల 10న రేషన్ తెచ్చుకోవాలనీ ఇంటి నుంచి బయలుదేరి వెళ్లి ఇంతవరకు రాలేదు. దాంతో భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేసారు. బంగారు కవిత తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ డ్రైవర్ ఆకస్మిక మృతి

విశాలాంధ్ర-అనందపురం : ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జి.సురేష్‌కుమార్ డ్రైవర్‌గా చేస్తున్నారు. మహారాష్ట్ర, నాగపూర్‌కి చెందిన వ్యక్తి ఆనందపురం వద్ద ఓ ప్రైవుడ్ కంపెనీలో ఐచర్ వ్యాన్ లోడ్ చేసుకుని భీమిలి దొర తోట రోడ్డుకు వచ్చేసరికి స్టీరింగ్‌పైన పడుకుని అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. పిల్లలు ఫోన్ చేయగా స్పందించకపోవడంతో దగ్గరలోనే ఉన్న వ్యక్తులకు సమాచారమివ్వగా వెళ్లి చూసేసరికి స్టీరింగ్‌పై పడుకొని ఉన్నారు. నిర్ధారించిన పిమ్మట చనిపోయాడని ఆనంద పురం పోలీస్ స్టేషన్కు సమాచారం అందించారు. బాడీని భీమిలి ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం అనంద పురం పోలీసులు పంపించారు. కొడుకు ఫిర్యాదు మేరకు సిఐ వాసునాయుడు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాస్‌పోర్టు పోయినది

కర్రి కిషోర్ (ఆధార్ నెం. 8832 9517 6601), S/O. కర్రి అప్పారావు డోర్. 21-70/3/6, దగ్గువానిపాలెం, పెందుర్తి దగ్గర, రైల్వేస్టేషన్, పెందుర్తి, విశాఖపట్నం-531173. 11-05-2025వ తేదీన గాజువాకలో గల సింహగిరి ఆసుపత్రికి వెళుతుండగా నా పాస్‌పోర్టు పోయినది. G5527238 నెంబరు గల పాసుపోర్టు పోగొట్టుకున్నాను. కావున ఎవరికైనా దొరికితే పైన ఇచ్చిన అడ్రసుకు అందజేయగలరు.

పైడితల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సింహాచలం: గ్రేటర్ విశాఖ 92 వ వార్డు మూడు గుళ్ళు దగ్గర శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా బెహరా భాస్కరరావు అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దవల గోపాల్, ఇ.వి.రమణ, సురేష్, మనోహర్, ఉప్పిలి కనకరాజు, గొన్న బత్తుల శేఖర్, కార్తీక్, పాల బాబురావు, దవల మోహన్, బెహరా సత్యనారాయణ, రమేష్ రెడ్డి, బండారు శ్రీనివాసరావు, షేక్ వల్లి, బలిరెడ్డి శ్రీను, అట్టా శంకర్ గ్రామ, ఆలయ కమిటీ సభ్యులు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక సమస్యలపై చర్చలు

విశాలాంధ్ర-మల్కాపురం : సామాజిక సమస్యలైన బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మత్తు పదార్థాల వినియోగం, నిరక్షరాస్యత, పర్యావరణ కాలుష్యం, మూఢనమ్మకాలు మొదలైన అంశాలపై మల్కాపురం శాఖా గ్రంథాలయంలోని బాలల వేసవి శిక్షణా శిబిరంలో బృంద చర్చలు జరిగాయి. ఈ చర్చలను గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్ నిర్వహించారు. బాలలు ఈ బృంద చర్చలలో పాల్గొని సమాజం తీసుకోవలసిన జాగ్రత్తలపై నినాదాలు రాశారు. అనంతరం చిన్న పిల్లల కథలను అంతా చదివారు. దాదాపుగా పదిమంది కథలను ఇతరులకు వినిపించారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల చిన్నారుల్లో పఠనాశక్తి పెరుగుతుందని, సమస్య పరిష్కార శక్తి వస్తుందని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. దీని తరువాత ఇండోర్ గేమ్స్ ను పిల్లలంతా ఆడారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, చిన్నారులు పాల్గొన్నారు.

సిబిఎస్ఈ ఫలితాల్లో రవీంద్రభారతి విజయ కేతనం

విశాలాంధ్ర - అనందపురం : ఆనందపురం మండలం వెల్లంకి రవీంద్ర భారతి పాఠశాలలో సీబీఎస్ఈ ఫలితాలలో విద్యార్థులు విజయదుందుభి మోగించినట్లు పాఠశాల చైర్మన్ ఎస్.ఎస్ మణి తెలిపారు. 500 మార్కులకు 487 మార్కులు సాధించిన మేఘ వర్షిని ప్రథమ స్థానంలో నిలిచిందని, 470 మార్కులకు పైగా ఆరుగురు విద్యార్థులు, 450కి పైగా 12మంది విద్యార్థులు సాధించారని 98%తో పరీక్షా ఫలితాలలో అగ్రస్థానంలో నిలిచారన్నారు. కె.ఉజ్వలసాయి 480, వి.షణ్ముఖ 475 ఎస్ భాశ్య శ్రీదేవి 470, తేజస్విని 476, పి.శ్రీహర్షిత 473 కౌశల్ సింగరాజ్ 470 మార్కులు సాధించారు. విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారానే ఈ ఉత్తీర్ణత, విజయాన్ని సాధించగలిగామన్నారు. విద్యార్థుల అభినందన సభలో నార్త్ఆంధ్ర ఇన్చార్జి ఎన్ వెంకటేష్, సీజియం జి ఆర్ వసంత, పాఠశాల డీన్ ఉమామహేష్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

గ్రామీణాభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి : జెడ్పీ ఛైర్‌పర్సన్ జల్లపల్లి సుభద్ర

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : ప్రజా సమస్యలపైన,గ్రామీణాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జె. సుభద్ర అన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన 1 నుండి 7 స్థాయీ సంఘ సమావేశాలు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేయాలని చైర్ పర్సన్ జె. సుభద్ర చాఉమ్మడి విశాఖ జిల్లా అధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమ పనులు, ప్రణాళికలు, ఆర్థిక సాయం, వైద్య ఆరోగ్యం తదితర అంశాలపై చర్చ జరిగింది. సమావేశాల్లో భాగంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను ముందుగా చదివి వినిపించారు. వాటిపై సభ్యులు పలు ప్రశ్నలు వేయగా అయా శాఖల అధికారులు బదులిచ్చారు. ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, చేపట్టబోయే చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీన దాదాపు 98 శాతం వరకు పింఛన్లు పంపిణీ జరు అని జగుతున్నదా అని జెడ్పిటిసి అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. అందుబాటులో లేని మిగిలిన వారికి మరుసటి రోజున పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అప్పటికి గ్రామాలలో పింఛన్ల విషయంలో ఏమైనా ఇబ్బంది వస్తే స్థానిక ఎంపీడీవోకు తెలియజేయాలని, వెంటనే తగు చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు. డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్, మాట్లాడుతూ స్థలం ఉన్న రైతులు మొక్కల పెంపకం ఎంజిఎన్ఆర్ఈఎస్ ద్వారా చేపట్టవచ్చని తెలియజేసారు. ప్రతీ గ్రామంలో మూడు వరకు కమ్యూనిటీ ఇంకుగు గోతులు నిర్మాణానికి నిధుల ద్వారా చేపడతామని తెలియజేసారు. అరుకు జడ్.పి.టి.సి శెట్టి రోషని మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో ఫాగింగ్ చేపట్టుట లేదని అందువల్ల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యు వంటి వ్యాధులు

ప్రభులు తున్నాయని 108 అంబులెన్సులు సకాలంలో స్పందించడంలేదని దీని కారణంగా గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అగుచున్నారని తెలియజేయగా చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ గిరిజన ప్రాంతమైన పాడేరు మండలంలో 108 సౌకర్యం కల్పించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నదని విషయం నోటీసుకు వచ్చిందని వెంటనే సత్వర చర్యలు తీసుకోవాలని 108 శాఖవారిని ఆదేశించారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయి కార్యక్రమంపై దృష్టి సారించి త్వరితగతిన ఆ పనులు పూర్తి చేయాలని ఆమె గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. అలాగే జల్ జీవన్ మిషన్ ద్వారా పెండింగ్ కనెక్షన్లు, కొన్ని ప్రాంతాల్లోని ఇతర సమస్యలపై మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ లేవనెత్తిన ప్రశ్నకు బదులిస్తూ, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యులు, పి. నారాయణమూర్తి, ముఖ్య కార్యనిర్వాహణాధికారి జిల్లా ప్రజా పరిషత్, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి జిల్లా ప్రజా పరిషత్ కె.రాజ్ కుమార్ మూడు జిల్లాల వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా శత జయంతి నిర్ణయాన్ని విరమించుకోవాలి

భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీరామ్మూర్తి డిమాండ్

విశాలాంధ్ర-విశాఖ : పుట్టపర్తి సత్య సాయిబాబా శత జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహించాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, జీవో 862ను రద్దు చేయాలని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీరామ్‌మూర్తి డిమాండ్ చేశారు. పుట్టపర్తి సత్యసాయి బాబా ఉరఫ్ రత్నాకరం సత్యనారాయణ రాజు, మ్యాజిక్ ట్రిక్కుల ద్వారా విభూతి, ఉంగరాలు బయటకు తీసి మహత్యాలు, అతీత శక్తులుగా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. అవి అన్నీ గారడీ ట్రిక్కులని పీసీ సర్కార్ వంటి ఇంద్రజాలికులు హెచ్.ఎన్. నరసింహారావు, ఏటు కోవూర్ వంటి శాస్త్రవేత్తలు నిరూపించారని తెలిపారు. సాయిబాబాను తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్.టి. రామారావు విశ్వసించలేదన్నారు. 1986లో భారత నాస్తిక సమాజం, హేతువాదులు, కొందరు శాస్త్రజ్ఞులు కలిసి నాలుగు బస్సుల్లో మహత్యాలు నిరూపించాలని సవాలు చేసి పుట్టపర్తి వెళ్ళగా, సత్య సాయి బాబా బెంగళూరు వైట్ ఫీల్డ్ లో ఉన్న ఆశ్రమానికి పారిపోయారని విమర్శించారు. 1992లో ఆయిన పడకగదిలో ఆరుగురు యువకులు హత్యకు గురయ్యారని, ఎవరి మీదా కేసులు లేవని చెప్పారు. విదేశీ మహిళలు ఆయన ఆశ్రమంలో అనుమానాస్పదంగా చనిపోయారన్నారు. అయినా కేసులు, శిక్షలు లేవన్నారు. రాజ్యాంగ అధికరణం 51 ఏ(హెచ్) ప్రకారం శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించడం ప్రభుత్వ కర్తవ్యమని తెలిపారు. బాబా అకృత్యాలు అంతర్జాతీయ పత్రికల్లో, బీబీసీలో వెలుగు చూశాయని తెలిపారు. పాలనా సంబంధమైన అన్ని విషయాల్లో విజ్ఞతతో ఆలోచిస్తున్న ప్రభుత్వం సాయిబాబా శత జయంతి విషయంలో కూడా అదే విజ్ఞతను పాటించాలని కోరారు.

వీర సైనికులకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-అనందపురం : ఆనందపురం గ్రామం 24 కాలనీ వద్ద జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత సైనికులు వీర మరణం పొందిన మురళి నాయక్ , మరి కొంతమంది జవాన్లు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ లో జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్ప రాజశేఖర్ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్లో పహల్గాం లో పాకిస్తాన్ తీవ్రవాదులు జరిపిన మరణ హెూమం లో మన భారతదేశ టూరిజం కాశ్మీర్ అందాలను చూడ్డానికి వెళ్లినటువంటి 27 మంది దారుణంగా కాల్చి చంపిన పాకిస్తాన్ తీవ్రవాదులు దానికి జవాబుగా మన ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ పై యుద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈ యుద్ధంలో అనేకమంది సైనికులు వీర మరణం పొందారు వారి యొక్క ఆత్మ శాంతించాలని భారతమాత ముద్దు బిడ్డలకు జోహార్ జోహార్ అంటూ జై జవాన్ జై జై జవాన్ అంటూ నినాదాలు

చేస్తూ ఆనందపురం గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజశేఖర్ కోశాధికారి కుప్పరామలక్ష్మి వైస్ ప్రెసిడెంట్ ముడసలశ్రీను సెక్రటరీ ముడసల కార్తీక్ ఫౌండేషన్ సభ్యులు పీతల రాజు పీతల శ్రీను .గండి బోయిన ఎల్లయ్య .బంగారురాజు వెంకటేష్. కుప్పరాజు. కక్కల గణేష్ .వనము లక్ష్మణ్. మెరుగు రాము పీతల రమణ. దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చీమలాపల్లి శ్రీరోళ్ళ పైడిమాంబ పండగ

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లి గ్రామంలో కొలువై ఉన్న 110 సంవత్సరాల చరిత్ర కలిగిన తొమ్మిది గ్రామాల ఆరాధ్య దేవత శ్రీ రోళ్ళ పైడిమాంబ అమ్మవారి పండగ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. చుట్టుపక్కల తొమ్మిది గ్రామాలకు చెందిన ప్రజలు వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి ముక్కులు చెల్లించుకున్నారు. గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా ఏపీ ఆయిల్ సీడ్స్ చైర్మన్ %ఉ% టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షులు,టిడిపి పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గండి బాబ్జి, పెందుర్తి బిజెపి నాయకులు, జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని అమ్మవారికి విశేష అభిషేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు గండి బాబ్జి, ముమ్మన దేముడులకు వేద ఆశీర్వాదం అందించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అయిత ఎర్నిబాబు, గ్రామ పెద్దలు అయిత యెర్రయ్య, దువ్వి అప్పారావు, కంచిబోయిన వెంకట సంతోష్, అయిత అప్పలరాజు, చిప్పల చందు, సబ్బవరపు ప్రకాష్, బొట్ట గోవింద్, పి.వెంకట రెడ్డి నాయుడు, రెడ్నం హరికుమార్, అయిత అప్పారావు, నోడగల అప్పలరాజు, గొర్లె రవి, బొడ్డేటి వెంకటరావు, అయిత పైడిరాజు, అయిత ఈశ్వరరావు, బొట్ట రాజేష్ కుమార్, దువ్వి కిషోర్ సహా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బరువు తగ్గేందుకు కాలిఫోర్నియా ఆల్మండ్స్ తోడ్పాటు

విశాలాంధ్ర-విశాఖపట్నం : ఇరు భోజనాల మధ్య సమయంలో కలిగే ఆకలి తమ బరువు పట్ల అమిత జాగ్రత్త పడేవారికి ఒక అడ్డంకిగా నిలుస్తుందని, కానీ బరువు తగ్గాలనుకునే వారికి కాలిఫోర్నియా ఆల్మండ్స్ ఒక చక్కని స్నాక్ గా నిలుస్తుందని పోషకాహార నిపుణులు డాక్టర్ రోహిణి పాటిల్ అన్నారు. స్నాక్స్ సరిగా తింటే సమస్య కాదు అది బరువు తగ్గడానికి అవసరమైన మద్దతు కూడా ఇస్తుందన్నారు. బాదం, పండ్లు, కూరగాయలు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను నియంత్రిత భాగాలలో తీసుకోవడం కీలకం అన్నారు. ఈ స్మార్ట్ స్నాక్స్ ఎంపికలు కోరికలను అరికట్టడమే కాకుండా మిమ్మల్ని శక్తివంతం చేయటంతో పాటుగా సంతృప్తికరంగా ఉంచేలా అవసరమైన పోషకాలను కూడా అందిస్తాయన్నారు. సరైన పోషకాలను సమపాళ్లలో ఎంచుకోవటంతోపాటుగా వ్యూహాత్మకంగా స్నాక్స్‌ను ఎంచుకోవడం ద్వారా, ఆహారాన్ని ఆస్వాదిస్తూనే ఆరోగ్య లక్ష్యాలతో ట్రాక్‌లో ఉండటం సాధ్యమవుతుందన్నారు. ప్రతిరోజు గుప్పెడు బాదం తీసుకోవాలన్నారు. బాదంలో ప్రోటీన్, మెగ్నీషియం, విటమిన్-ఇ, జింక్ వంటి 15 ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా తాను కాలిఫోర్నియా బాదంలను సిఫార్సు చేస్తానని, ఇవి సహజ ప్రోటీన్, మంచి కొవ్వులు మరియు ఫైబర్‌తో నిండి ఉంటాయి, ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయన్నారు. బాదంతో పాటు మూంగ్ దాల్ చిల్లా, మొలకలు భేల్, దోసకాయ సలాడ్‌తో పనీర్ క్యూబ్స్, వేయించిన శనగలు లాంటివి తీసుకోవాలని సూచించారు.

భారత శక్తిని, లక్ష్యాన్ని ప్రపంచానికి వెల్లడించిన ప్రధాని మోదీ

బిజెపి బీసీ నేత మూల వెంకటరావు

విశాలాంధ్ర-పెందుర్తి : ఆపరేషన్ సింధూర్ లక్ష్యం, పాకిస్తాన్ పై యుద్ధ విజయం, భారత్ శాంతి కాముకతలను ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచానికి తనదైన శైలిలో చాటి చెప్పారని బిజెపి బీసీ నేత మూల వెంకటరావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సోమవారం రాత్రి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని చేసిన ప్రసంగం భారతీయుల మనోభావాలను ప్రతిబింబించిందని వెల్లడించారు. యుద్ధ పరిస్థితుల గురించి సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని ట్రోల్స్ ను ప్రస్తావిస్తూ అవి బాధ్యత రాహిత్యమైనవని, ప్రజల ప్రాణాలకు విలువ ఇవ్వలేని మనస్తత్వాలని అభిప్రాయపడ్డారు. 1971 నాటి యుద్ధం గురించి ప్రస్తావిస్తున్న కొందరు నెటిజెన్లు అనాటి పరిస్థితులు ఈనాటి పరిస్థితులు గురించి తెలుసుకోవాలని సూచించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం, పాకిస్తాన్ కి సరైన బుద్ధి చెప్పడం మాత్రమే భారత సైన్యం లక్ష్యమని దాన్ని సునాయసంగా సాధించామని పేర్కొన్నారు విస్తృత యుద్ధం కారణంగా జరిగే విపత్కర పరిణామాలపై భారత ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ఆలోచించి, అదే సమయంలో పాకిస్థాన్ ప్రాధేయపడటంతో కాల్పులు విరమణకు అంగీకరించిందని వివరించారు. ప్రపంచంలో మంచి యుద్ధం చెడు శాంతి అనేవి ఉండవన్న బెంజిమెన్ ఫ్రాంక్లిన్ సిద్ధాంతాన్ని ఇక్కడ మనం గుర్తుంచుకోవాలని మూల వెంకటరావు కోరారు. భారతీయులందరూ ఐకమత్యంతో ఏకతాటిపై ఉండటం ప్రధాని నరేంద్ర మోడీ సాధించిన గొప్ప విజయం అని ఆయన పేర్కొన్నారు పాకిస్తాన్ వెన్ను విరిచి భారత్ శక్తి సామర్థ్యాలను ప్రభుత్వ అధినేతగా మోడీ ప్రపంచానికి వెల్లడించారని స్పష్టం చేశారు.